బీటెక్‌లో ఫైనాన్స్ కోర్సు

- ఓయూ, జేఎన్టీయూ పరిధిలో అమలు
- మల్టీ డిసిప్లినరీ విధానంలో నిర్వహణ
- ఈ ఏడాది లేదా వచ్చే ఏడాది నుంచి స్టార్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): భిన్న కాంబినేషన్ల మేళవింపుతో బీటెక్ ప్రోగ్రాముల్లో సాంకేతిక విద్యను రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కొత్త పుంతలు తొక్కిస్తున్నారు. సంస్కరణలు, మల్టీ డిసిప్లినరీలో భాగంగా బీటెక్‌లోనూ ఫైనాన్స్ కోర్సును అంతర్భాగంగా చేర్చారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా బీఈ, బీటెక్ ప్రోగ్రాముల్లో ఫైనాన్షియల్ సర్వీసెస్ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దీంట్లో భాగంగా బీటెక్ స్పెషలైజేషన్‌ను మేజర్‌గా, ఫైనాన్షియల్ సర్వీసెస్‌ను మైనర్ కోర్సుగా విద్యార్థులు ఎంపిక చేసుకోవచ్చు. ఈ విద్యాసంవత్సరం లేదా వచ్చే ఏడాది నుంచి ఈ కోర్సు అందుబాటులోకి వస్తుంది. ఇటీవల బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బీఎఫ్ఎస్ఐ) రంగం హవా సాగుతున్నది. ఈ రంగంలో ఉద్యోగావకాశాలు పుష్కలంగా దొరుకుతున్నాయి. దీంతో విద్యార్థులు వాణిజ్యశాస్త్రం, అర్థశాస్త్రం కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. బీకాం, బీబీఏ, ఎంబీఏ వంటి కోర్సుల్లో చేరుతున్నారు. ఈ దశలో డిగ్రీలో బీకాం కోర్సుకు ప్రాధాన్యం సంతరించుకున్నది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్ ప్రోగ్రాముల్లో మార్పుల్లో భాగంగా విద్యాశాఖ బీటెక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కోర్సును కొత్తగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

త్వరలో విధివిధానాల మీటింగ్

ప్రస్తుతానికి ఉస్మానియా, జేఎన్టీయూ వర్సిటీల్లో మైనర్ కోర్సుగా ప్రవేశపెట్టాలని అధికారులు నిర్ణయించారు. ఈ దిశలో విధివిధానాలు, పాఠ్యాంశాల రూపకల్పనకు ఇటీవలే వర్సిటీల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల మొదటి వారంలో మరో సమావేశం జరగనున్నది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి డిగ్రీలో బీకాం ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దోస్త్ ద్వారా ఈ కోర్సును అందుబాటులో తీసుకురావాలని భావిస్తున్నారు.

అమలు తీరు ఇలా..

- బ్యాంకింగ్ రంగంలో పనిచేయాలన్న ఆసక్తి గల బీటెక్ విద్యార్థులు ఈ కోర్సును ఎంచుకోవచ్చు. బీటెక్ పట్టాతో పాటే మైనర్ కోర్సు పట్టా అందజేస్తారు.
- బీటెక్ ప్రోగ్రాముల్లోని అన్ని బ్రాంచీల విద్యార్థులు మూడో సంవత్సరం మొదటి సెమిస్టర్‌లో మైనర్‌గా ఫైనాన్షియల్ సర్వీసెస్ కోర్సును తీసుకోవచ్చు. ఎనిమిదో సెమిస్టర్ లోగా ఈ కోర్సు పూర్తిచేయాలి.
- ఈ కోర్సులో ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ, సీబీఐటీ వంటి అటానమస్ కాలేజీల్లో తొలుత ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఆ తర్వాత జేఎన్టీయూ, ఓయూ, కేయూ అనుబంధ కాలేజీలకు విస్తరిస్తారు.
- కోర్సు పాఠ్యాంశాలను బీఎఫ్ఎస్ఐ నిపుణుల సహకారంతో రూపొందిస్తారు. బోధన భిన్నంగా ఉంటుంది. వర్సిటీల కామర్స్ విభాగం ప్రొఫెసర్లతోపాటు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, పరిశ్రమల నిపుణులతో పాఠ్యాంశాలను బోధిస్తారు.
- ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ అకడమిక్ కౌన్సిల్ ఈ కోర్సుకు 18 క్రెడిట్లు జారీకి నిర్ణయించింది.
- కోర్సు బోధనలో ప్రాక్టికల్స్, థియరీ క్లాసులంటాయి. ఇంటర్న్‌షిప్ అమలుచేస్తారు. బీఎఫ్ఎస్ఐ రంగంలో పనిచేయాల్సి ఉంటుంది.

విదేశీ ఉద్యోగాల కోసం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

4, 5, 6 తేదీల్లో మూడు జిల్లాల్లో..

హైదరాబాద్, సెప్టెంబర్ 30(నమస్తే తెలంగాణ): విదేశాల్లో నర్సింగ్‌తోపాటు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ కార్మికుల నియామకం కోసం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్టు టామ్‌కామ్ ఒక ప్రకటనలో తెలిపింది. గల్ఫ్ దేశాలతోపాటు ఆస్ట్రేలియా, మాల్టా, మారిషస్, జపాన్, జర్మనీ తదితర దేశాల కోసం ఈ నియామకాలు చేపడుతున్నట్టు చెప్పింది. 4న కరీంనగర్‌లోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో, 5న రామగుండం ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో, 6న మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐలో ఉదయం 10 గంటల నుంచి డ్రైవ్ ఉంటుందని పేర్కొన్నది. వివరాలకు www.tomcom.telangana.gov.in వెబ్‌సైట్ లేదా 8247838789, 7893566493, 9849639539 నంబర్లలో కానీ సంప్రదించవచ్చని తెలిపారు.

SHILPARAMAM ARTS, CRAFTS & CULTURAL SOCIETY
Madhapur, Hyderabad.
TENDER NOTICE
Shilparamam Arts Crafts and Cultural Society, Hyderabad intends to start its own youtube channel for promotion of its activities to preserve, propogate and perpetuate the rich Indian Cultural Heritage. Sealed Tenders are invited from the Experienced persons in the field for gathering information to create the content with all the required technical inputs. Interested persons may apply to the undersigned on or before 5.10.2023 by 3.00 PM. For further details visit our website www.shilparamam.in
Sd/- **Special Officer, Shilparamam.**
DIPR RO No.7508-PP/CL/Advt/1/2023-24, Dt:30/09/2023

తెలంగాణ ప్రభుత్వం,
సాగు నీటి పారుదల మరియు ఆయ కట్టు అభివృద్ధి శాఖ
భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కొత్తగూడెం పరిధిలో చెక్‌డ్యాముల నిర్మాణ పనులకు సంబంధించిన టెండరు నోటీసులు నం. 03/2023-24 నుండి 07/2023-24 తేది: 21.09.2023లో అంచనా విలువ మొత్తం రూ. 4139.24 లక్షలకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు ది. 03.10.2023న మ. 12.30 గం.ల నుండి 10.10.2023 మ. 12.30 గం.ల వరకు లభించును. గమనిక: మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ **www.tender.telangana.gov.in**లో చూడగలరు.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, ఇరిగేషన్ సర్కిల్, కొత్తగూడెం
DIPR RO No.7492-PP/CL/Advt/1/2023-24, Dt: 30.09.2023

తెలంగాణ ప్రభుత్వం
గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ
సంక్షిప్త టెండరు ప్రకటన
NIT No. SE/TW/HYD/305 to 314/2023-24, తేది: 29.09.2023
పని పేరు: రూ. 2545.54 లక్షల కొరకు కొన్ని BT రోడ్ పనులు 20 నెలలు. **బిడ్ దాఖలుకు ప్రారంభ తేది:** 04.10.2023న సా॥ 5.00 గం. మరియు **బిడ్ దాఖలుకు ముగింపు తేది:** 12.10.2023న మ॥ 3.00 గం. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: **https://tender.telangana.gov.in//**లో చూడవచ్చును. **ఫోన్ నెం: 9492770365.**
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, గిరిజన సంక్షేమం, హైదరాబాద్.
DIPR RO.No. 1912-DP/CL/ADVT/1/2023-24, Dt: 30-09-2023

తెలంగాణ ప్రభుత్వం,
సాగు నీటి పారుదల మరియు ఆయ కట్టు అభివృద్ధి శాఖ
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నంబర్ 12/2023-24 తేది: 29.09.2023 పనులకు గాను రూ. 13.39 కోట్లకు చెక్ డ్యాంల నిర్మాణం కొరకు 1) గౌరారం (గ్రామం) దగ్గర బుగ్గవాగు, 2) నల్లవెల్లి (గ్రామం) ఇందల్వాయి (మం),3) గడ్కోల్ (గ్రామం) దగ్గర కప్పల వాగు, సిరికొండ (మం), 4) రాంపూర్ (గ్రామం) సమీపంలో ఇందల్వాయి వాగు, ఇందల్వాయి (మం) 5) నిజామాబాద్ (రూరల్) నియోజకవర్గం పరిధిలోని కేశాపూర్ (గ్రామం) కేశాపూర్ వాగుపై నిజామాబాద్ రూరల్ (మం) మరియు 6) తానకుర్(గ్రా) ముగ్పాల్ (మం) సమీపంలోని ఖంజర్ వాగుపై చెక్ డ్యాంల నిర్మాణం కొరకు తేది: 29.09.2023 నుండి 07.10.2023 వరకు టెండర్ ఆహ్వానించడమైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ **https://tender.telangana.gov.in**లో చూడగలరు.
సం/- పర్యవేక్షక అభియంత, సాగు నీటి పారుదల వలయము, నిజామాబాద్ జిల్లా
DIPR RO No.7459-PP/CL/Advt/1/2023-24, Dt: 30.09.2023

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం, కీసర గుట్ట
కీసర (గ్రా&మం) మేడ్చల్ మల్కాజ్‌గిరి, జిల్లా
ఆర్.సి.నం. 41/ఎస్.ఆర్.యల్.ఎస్.డి/2023 సీల్ టెండర్ తేది: 29.09.2023
కార్తీక మాసం సందర్భంగా తేది 12.10.2023 గురువారం రోజు మ. 2.00 సీల్ టెండరు దేవాలయం ప్రాంగణంలో నిర్వహించబడును. తక్కువ కొటేషన్ కాలపరిమితి తేది: 14.11.2023 నుండి 12.12.2023 వరకు ఉండును. 1. దేవాలయంనకు విద్యుత్ దీపాలంకరణ చేయుట 2. దేవాలయ ప్రాంగణంలో తడకల పందిర్లు వేయుట. 3. దేవాలయంనకు అవసరమగు టెంట్ సామగ్రి సప్లయ్ చేయుట. 4. పులిహోర, లడ్డు, వడ మరియు అన్నదానం ప్రసాదం తయారీకి వంట స్వాములు. 5. దేవాలయంనకు పూల అలంకరణ. ఈ సీల్ టెండరు షెడ్యూలు ద్వారా యుండును. తేది: 09.10.2023 సోమవారం నుండి 10.10.2023 వరకు టెండర్ షెడ్యూల్ ఉదయం 10.30 నిల. నుండి సా. 5.00 వరకు దేవస్థానం కార్యాలయంలో జారీచేయబడును. మిగతా వివరములకు దేవస్థానం కార్యాలయంలో సంప్రదించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నం. 9491000699, 9491467386 మరియు 8985071796.
ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సం/- సహాయక కమిషనర్ & కార్యనిర్వహణాధికారి
DIPR RO No.7456-PP/CL/Advt/1/2023-24, Dt: 30.09.2023

మున్సిపల్ కౌన్సిల్ దమ్మాయిగూడ కార్యాలయం
మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా
ప్రకటన
కమిషనర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ వారు దిగువ తెలిపిన ప్రకారం నమోదిత సంస్థలు/ కాంట్రాక్టర్ల నుండి సంప్రదాయ టెండర్లు/ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లలో పాల్గొనవలసిందిగా కోరబడుతున్నారు.
క్ర.సం. 1. వివరణ: మున్సిపల్ జనరల్ ఫండ్స్ క్రింద దమ్మాయిగూడ మున్సిపాలిటీలో వర్ష ప్రభావిత రోడ్లలో గ్రావెల్ నింపుట – **మొత్తం: రూ. 5,00,000.00.**
క్ర.సం. 2. వివరణ: మున్సిపల్ జనరల్ ఫండ్స్ క్రింద దమ్మాయిగూడ మున్సిపాలిటీలో వివిధ ప్రదేశాలలో గ్రావెల్‌తో నింపుట – **మొత్తం రూ.5,00,000.00.**
క్ర.సం. 3. వివరణ: మున్సిపల్ జనరల్ ఫండ్స్ క్రింద దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అవసరమైన ప్రదేశాలలో CC రోడ్ ప్యాచ్‌ల పునరుద్ధరణ – **మొత్తం: రూ.5,00,000.00**
1) **దరఖాస్తు ప్రారంభ తేది & సమయం:** 30.09.2023న మ.12.30 గం.
2) **దరఖాస్తు ముగింపు తేది & సమయం:** 04.10.2023న సా.5.00 గం.
ఏవేని తదుపరి స్పష్టీకరణలకు సంప్రదించండి: మున్సిపల్ ఆఫీస్, R/o. దమ్మాయిగూడ మున్సిపాలిటీ కార్యాలయం, SBI ఎదురుగా, దమ్మాయిగూడ X రోడ్ (లేదా) సంప్రదించు ఫోన్ నం. **+91 8919099107.**
సం/- కమిషనర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ
DIPR RO No.7455-PP/CL/Advt/1/2023-24, Dt: 30/09/2023

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
ఇంటి నం.6-3-1219, బ్లాక్-సి, వార్డ్ నెం.91, 2వ అంతస్తు, కంట్రీ క్లబ్ వెనుక, కుందన్‌బాగ్ ఉమానగర్, బేగంపేట, హైదరాబాద్-500016
పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన
పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం నోటిఫికేషన్ ఎస్.ఓ. 1533 (ఇ), తేది: 14-09-2006 ప్రకారము 5.0 హెక్టార్ల కంటే ఎక్కువ మైనింగ్ కార్యకలాపాలు జరపటానికి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ అవసరమని ఇందుమూలముగా తెలియజేయబడింది. మెస్సర్స్ రోటెక్ రావల్కోల్ ఇన్ఫ్రా 13.60 హెక్టార్ల విస్తీర్ణంలో సర్వే నం. 40(P), 41(P), 42(P) & 43(P), రావోల్కోల్ గ్రామం, మేడ్చల్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం నందు స్టోన్ & మెటల్ 3,56,485 ఘ.మీటర్ మరియు గ్రావెల్ 2,00,215 ఘ.మీటర్ సాలీన త్రవ్వకానికి ప్రతిపాదించింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కోసం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని దీని ద్వారా తెలియజేయబడింది. ప్రాజెక్ట్ అధికారులు అందించిన ప్రాజెక్ట్ కార్యకలాపాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. ప్రాజెక్ట్ పేరు	మెస్సర్స్ రోటెక్ రావల్కోల్ ఇన్ఫ్రా 13.60 హెక్టార్ల విస్తీర్ణంలో స్టోన్ & మెటల్ మరియు గ్రావెల్ గని
2. ప్రాజెక్ట్ స్థానం	సర్వే నం. 40(P), 41(P), 42(P) & 43(P), రావోల్కోల్ గ్రామం, మేడ్చల్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం
3. సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు చిరునామా మరియు ఫోన్ నంబర్	శ్రీ మండవ రాజగోపాల్, మేనేజింగ్ డైరెక్టర్, #8-3-677/19, మొదటి అంతస్తు, ప్లాట్ నం. 19 శ్రీ కృష్ణ దేవరాయ నగర్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్. చరవాణి: +91 9398576926 ఇ-మెయిల్: dispatch.rotek@gmail.com
4. ప్రాజెక్టు మూలధన వ్యయం:	రూ. 40.00 లక్షలు
5. ప్రాజెక్టు కన్సల్టెంట్/ పర్యావరణ సలహాదారు పేరు	మెస్సర్స్ రైట్ సోర్స్ ఇండస్ట్రియల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం. 203, 5-36/203, ప్రశాంతి నగర్, ఐడిఎ-కూకట్‌పల్లి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా. చరవాణి: 9849391244 ఇ-మెయిల్: peddihari@gmail.com
6. కార్యాచరణ/సామర్థ్యం	స్టోన్ & మెటల్ 356485 క్యూబిక్ మీటర్ సంవత్సరానికి మరియు గ్రావెల్-200215 క్యూబిక్ మీటర్లు సంవత్సరానికి
7. పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం, వేదిక	31-10-2023 ఉదయం 11.00 గంటలకు. గని సమీపంలో, రావోల్కోల్ గ్రామం, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం

8. ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క కార్యనిర్వాహక సారాంశం (తెలుగు & ఆంగ్లం) & డ్రాఫ్ట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ నివేదిక మరియు సి.డి. లభ్యత స్థలం
I. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కలెక్టర్ కార్యాలయం
II. ప్రధాన కార్యనిర్వాహణ అధికారి, జిల్లా పరిషత్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
III. జిల్లా పరిశ్రమల కేంద్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
IV. ప్రాంతీయ అధికారి, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, పర్యావరణ, అటవీ & వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, 3వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ.
V తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఇంటి నెం.6-3-1219, బ్లాక్-సి, వార్డ్ నెం.91, 2వ అంతస్తు, కంట్రీక్లబ్ వెనుక, కుందన్‌బాగ్, ఉమానగర్, బేగంపేట్, హైదరాబాద్-500016.
VI తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, పర్యావరణ భవన్, ఎ-3, ఇండస్ట్రియల్ ఎస్టేట్, సనత్‌నగర్, హైదరాబాద్-500018.
VII తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, జోనల్ ఆఫీస్, ఇంటి నం. 6-3-1219, బ్లాక్ సి, వార్డు నెం. 91, 1వ అంతస్తు, కంట్రీ క్లబ్ వెనుక, కుందన్‌బాగ్, ఉమానగర్, బేగంపేట్, హైదరాబాద్-500016.
VIII రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, కీసర, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
IX తహసీల్దారు కార్యాలయం, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా,
X గ్రామ పంచాయతీ కార్యాలయం, రావోల్కోల్ గ్రామం, మేడ్చల్ మండలం
ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు సూచనలు, సలహాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరాలు ఏవైనా ఉంటే ఆహ్వానించబడతాయి. ఆసక్తి గల వ్యక్తులందరూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం యొక్క దిగువ సంతకంచేసిన అధికారికి వ్రాత పూర్వక సూచనలు కూడా చేయవచ్చు మరియు పైన పేర్కొన్న తేదీ, సమయం మరియు వేదిక వద్ద పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో కూడా పాల్గొనవచ్చు. ఇంగ్లీషులో డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. మరియు ఇంగ్లీష్ & తెలుగులో ఎగ్జిక్యూటివ్ సారాంశం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది.
స్థలము: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
తేది: 29-09-2023
సం/- ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా
DIPR RO. No. 7480-PP/CL/Advt/1/2023-24, Dt: 30-09-2023

కాళోజీ హెల్త్ వర్సిటీలో ఏడుగురి అడ్మిషన్ల రద్దు

నకిలీ సర్టిఫికెట్లు చూపించి సీటు పొందినవారిపై కేసు నమోదు

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్30: నకిలీ సర్టిఫికెట్లతో ఎంబీబీఎస్ సీటు పొందిన ఏడుగురు వైద్యవిద్యార్థుల అడ్మిషన్లను కాళోజీ హెల్త్ యూనివర్సిటీ రద్దు చేసింది. 2023-24 నీట్ పరీక్షలో అర్హత సాధించి, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా రిజిస్ట్రేషన్ సమయంలో నకిలీ స్టడీ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేసి స్థానిక కోటాలో సీట్లు పొందినట్టు వర్సిటీ అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు వారి అడ్మిషన్‌లను రద్దు చేయడంతోపాటు తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించినందుకు వరంగల్‌లోని మట్టెవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏపీ చెందిన పోపుల సుబ్రహ్మణ్య సాయితేజ, వానిపెంట సాయిప్రీతికారెడ్డి, తమ్మినేని విష్ణుతేజారెడ్డి, అరికట్ల హనుమాన్‌రెడ్డి, టేకుపల్లి మహేశ్, గేర్లె భార్గవ ధర్మతేజ యశ్వంతనాయుడు, ఘట్‌కేసర్ ప్రాంతానికి చెందిన తన్నీరు సంజయ్ నకిలీ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయగా, వారికి విజయవాడకు చెందిన కన్సల్టెంట్ నిర్వాహకుడు కామిరెడ్డి నాగేశ్వర్‌రావు సహకరించారు. విష్ణుతేజారెడ్డి, సంజయ్ విచారణకు హాజరైనట్టు సమాచారం. కామిరెడ్డి నాగేశ్వర్‌రావు విచారణకు హాజరైతే అసలు విషయాలు బయటపడుతాయి.

నర్సింగ్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 30: ఎమ్మెస్సీ నర్సింగ్, ఎంపీటీ కన్వీనర్ కోటా, బీఎస్సీ నర్సింగ్, పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ కోర్సుల ప్రవేశాలకు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ మొదటి విడత నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ ఒకటో తేదీ ఉదయం 8 నుంచి 7వ తేదీ సాయంత్రం 6 వరకు ఆన్‌లైన్ విధానంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వర్సిటీ అధికారులు తెలిపారు. మరింత సమాచారం కోసం వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

గురుకుల జోనల్ పోస్టుల ఆప్షన్ల గడువు పెంపు

హైదరాబాద్, సెప్టెంబర్30 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ గురుకులాల జోనల్ స్థాయి పోస్టుల రాత పరీక్షకు హాజరైన అభ్యర్థుల నుంచి కూడా ఆప్షన్ల స్వీకరణ గడువును అక్టోబర్ 9 వరకు ట్రిబ్ పొడిగించింది. ఈ మేరకు టీజీటీ, స్కూల్ పీడీ, లైబ్రేరియన్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోస్టుల పోస్టులకు సంబంధించిన మెరిట్ జాబితాల విడుదలకు కసరత్తు చేస్తున్నది. టీజీటీ అభ్యర్థులు అక్టోబర్ 9లోగా, స్కూల్ లైబ్రేరియన్, పీడీ, డ్రాయింగ్ ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ పోస్టుల అభ్యర్థులు అక్టోబర్ 3 నుంచి 9లోగా జోన్లవారీగా, గురుకుల సొసైటీల వారీగా ఆప్షన్లు ఇవ్వాలని పేర్కొన్నది.

సర్కారు బడుల్లో 252 అదనపు తరగతి గదులు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): పీఎం శ్రీ స్కూల్స్ పథకం అమలుకు ఎంపికైన ఎంపికైన బడుల రూపురేఖలు మార్చేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. తెలంగాణ విద్యా, సంక్షేమ మౌలిక వసతుల కల్పనా సంస్థ (టీఎస్ఈడబ్ల్యూఐడీసీ) ద్వారా ఈ పనులు చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన శనివారం నిధులనూ మంజూరు చేశారు. 114 బడుల్లో 252 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.40.32 కోట్లను కేటాయించారు. ఒక్కో తరగతి గదిని రూ.16 లక్షలతో నిర్మించనున్నారు. మరో 279 బడుల్లో సైన్స్ ల్యాబ్‌లను ఏర్పాటుకు రూ.44.64 కోట్లు మంజూరుచేశారు. ఒక్కో ల్యాబ్‌కు రూ.16 లక్షల చొప్పున ఖర్చుచేస్తారు. ఇవేకాకుండా మరో 205 బడుల్లో మేజర్ మరమ్మతుల కోసం రూ.9.22 కోట్లను మంజూరుచేశారు.

జాతీయ స్థాయి క్రీడల్లో ఆర్టీసీ ఉద్యోగుల సత్తా

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): గుజరాత్‌లోని బరోడాలో ఇటీవల నిర్వహించిన 2వ ఇంటర్ స్టేట్ పబ్లిక్ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్స్ (ఎస్టీయూ) స్పోర్ట్స్ మీట్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస ఉద్యోగులు సత్తా చాటారు. బాడ్మింటన్ ఉమెన్స్ డబుల్ కేటగిరిలో ట్రూడీ మెక్ డొనాల్డ్, ఛాయాదేవి రన్నర్ అప్స్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. బాడ్మింటన్ ఉమెన్స్ టీం చాంపియన్ కేటగిరిలోనూ ట్రూడీ మెక్ డొనాల్డ్, ఛాయాదేవి, కవిత రన్నరప్‌గా నిలిచి సిల్వర్ మెడల్ గెలుపొందారు. విజేతలను టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ బస్ భవన్‌లోని తన చాంబర్‌లో శనివారం అభినందించారు.

నారా లోకేశ్‌కు సీఐడీ నోటీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): నారా చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేశ్‌కు ఏపీ సీఐడీ అధికారులు 41ఏ కింద నోటీసులు ఇచ్చారు. శనివారం ఢిల్లీ అశోకా రోడ్డు 50లోని ఎంపీ గల్లా జయదేవ్ కార్యాలయంలో సీఐడీ అధికారులు లోకేశ్‌ను కలిసి నోటీసులు అందజేశారు. అక్టోబర్ 4న ఉదయం 10 గంటలకు సీఐడీ కార్యాలయానికి విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ 4న సీఐడీ విచారణకు హాజరుకానున్నట్టు తెలిపారు.

ఏపీ ఫైబర్ నెట్ స్కాంలో బాబు ఏ-25

హైదరాబాద్, సెప్టెంబర్30 (నమస్తే తెలంగాణ): ఏపీ ఫైబర్ నెట్ స్కాం కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును ఏ-25 నిందితుడిగా ఏపీ సీఐడీ చేర్చింది. రూ.330 కోట్ల వర్క్ ఆర్డర్‌ను అనుకూలమైన కంపెనీకి కేటాయించడానికి టెండర్ ప్రక్రియను తారుమారు చేసినట్టుగా పేర్కొన్నది. ఇప్పటికే ఈ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టులో సీఐడీ అధికారులు పిటీ వారెంట్ వేశారు.

బీహెచ్‌ఎంఎస్, నర్సింగ్ ప్రవేశాల్లో లోకల్ కోటా

హైదరాబాద్, సెప్టెంబర్30 (నమస్తే తెలంగాణ): బీహెచ్‌ఎంఎస్, బీఎస్సీ నర్సింగ్, తదితర పారా మెడికల్ కోర్సుల ప్రవేశాల్లోనూ లోకల్ కోటాను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. బీహెచ్‌ఎంఎస్, బీఎస్సీ నర్సింగ్, ఎండీ హోమియో, పీజీ పారామెడికల్ తదితర వైద్య అనుబంధ కోర్సుల ప్రవేశాల్లో ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో అమలు చేసిన లోకల్ కోటా నిబంధనే అమలు కానున్నది. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ చేసిన ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

6 వరకు ఫార్మసీ స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఎంసెట్ (బైపీసీ) స్పాట్ అడ్మిషన్ల గడువును అక్టోబర్ 6 వరకు అధికారులు పొడిగించారు. శనివారంతో ముగిసిన గడువును అక్టోబర్ 6లోగా కాలేజీలు పూర్తిచేసుకునే వెసులుబాటును కల్పించారు. స్పాట్‌లో భాగంగా బీ ఫార్మసీ, ఫార్మా -డీ, ఫార్మాస్యూటికల్ ఇంజినీరింగ్, బయో మెడికల్ ఇంజినీరింగ్, బయో టెక్నాలజీ వంటి కోర్సుల్లో మిగిలిన సీట్లను కాలేజీలే సొంతంగా భర్తీ చేసుకోవచ్చు.

నేటి నుంచి నల్లమలలో సఫారీ

అమ్రాబాద్, సెప్టెంబర్ 30: నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ (ఏటీఆర్)లో సఫారీ యాత్ర ఆదివారం నుంచి పునఃప్రారంభిస్తున్నారు. జంతువుల సంతతి కోసం మూడు నెలల పాటు సఫారీ యాత్రను అటవీ శాఖ నిలిపివేశారు. ఆదివారం నుంచి మళ్లీ యాత్ర ప్రారంభంకానున్నట్టు మన్ననూర్ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ ఈశ్వర్ తెలిపారు. ఏటీఆర్‌లో ఫరహాబాద్ ద్వారం నుంచి జంగల్ సఫారీ ప్రారంభమై.. నల్లమల అడవుల్లోని వృక్ష, జంతుజాలం గురించి పర్యాటకులకు వివరిస్తూ ముందుకు సాగనున్నదని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు యాత్ర ఉంటుందని, మన్ననూర్ అటవీ శాఖ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ ద్వారా యాత్రను బుక్ చేసుకోవచ్చని సూచించారు.

విజయవంతమైన 4వ వారం

PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10PM	Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 5.15PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 4.40PM	Cinépolis మంజీర - కూకట్‌పల్లి 4.40PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.10PM	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.00PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.40PM	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.10PM
PVR హైటెక్ - మాదాపూర్ 1.05PM	INOX సత్య నెక్లెస్ మాల్ - కవాడిగూడ 4.20PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 4.15PM	INOX అశోక మాల్స్ - వై. జంక్షన్ 4.20PM
PVR Atrium - గచ్చిబౌలి 1.25PM	ఎఎఎ - అమీర్‌పేట్ 4.30PM
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 1.15PM	AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.55,4.10PM

కెపియస్ (ఆదిత్య) ఎ/సి - ఖమ్మం, అలంకార్ ఎ/సి - సూర్యాపేట్

I AM BUDDHA PRESENTS
THE VACCINE WAR
BY NATIONAL AWARD WINNING WRITER & DIRECTOR
VIVEK RANJAN AGNIHOTRI
PRODUCED BY PALLAVI JOSHI
IN CINEMAS NOW
ALL INDIA PEN MARUDHAR RELEASE
AMB CINEMAS GACHHIBOWLI | AAA CINEMAS AMEERPET | NTR GARDENS
PVR-INOX: SUJANA FORUM PRISTAGE MALL - KPHB | INORBIT MALL - MADHAPUR | CENTRAL MALL - PANJAGUTTA | ICON HI-TECH - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM - GACHIBOWLI | PLAY HOUSE NEXT GALLERIA - PAJAGUTTA | RK MALL - BANJARA HILLS | NEXT GALLERIA - IRRUM MANZIL | MOOSRAM BAGH | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA |
MIRAJ: SHALINI SHIVANI - DSKN | BALANAGAR CHINTAL | GEETHA - CHNADA NAGAR | CINE TOWN - MIYAPUR
Cinépolis: MANJEERA MALL - KUKATPALLI | MANTRA MALL - ATTAPUR | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA
ASIAN: M CUBE - ATTAPUR | CINEPLANET - KOMPALLY | MUKTA A2 CINEMAS - NARAPALLY | CINE PRIDE SHASHI KALA - MOOSAPET
PLATINUM GACHHIBOWLI | TIVOLI SECUNDERABAD | GPR MALL & MULTIPLEX KUKUTPALLY
S2 CINEMAS {WARANGAL} | ASIAN SRI DEVI {HANAMKONDA - WARANGAL} | PVR - INOX CINEMAS {VENU MALL - NIZAMABAD | ORCHID MALL - GULBARGA} | MUKTA A2 CINEMA SRINIVASA {KARIMNAGAR} | INDRA CINEMA SAPNA MALL {BIDAR} | MIRAJ CINEMAS {RAICHUR}.

COMMAN MAN'S BLOCKBUSTER SIGNATURE నేడే చూడండి

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.00,8.05PM	PVR ఎస్2 - మల్లాపూర్ 10.10,4.35,10.05PM	INOX సత్య నెక్లెస్ మాల్స్ - కవాడిగూడ 10.10,1.20,4.30,7.40,10.50	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.35,1.30,10.40PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.10,7.35,10.35PM	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.20,4.45,10.30PM	INOX అశోక ఎ/సి - వై. జంక్షన్ 10.00,12.45,7.20PM	ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.25,1.20,7.40PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.30,7.20,10.30PM	Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.00,1.05,7.25PM	మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.00,1.50,7.30PM	ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 1.30,7.15,10.45PM
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.05,1.15,4.25,7.35,10.45	Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,4.50,7.55PM	మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.00,4.50,10.50PM	GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.20,4.45,7.30
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,4.20,7.30,10.30	Cinépolis సుధ - శాలిబండ 10.20,4.45,11.10PM	మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.00,4.50,10.50PM	ASIAN రాధిక - కాప్రా 1.30,7.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 12.50,7.25,10.35PM	Cinépolis మంజీర - కూకట్‌పల్లి 10.30,1.35,7.45PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30,10.50PM	ASIAN సినీప్లానెట్ - కొంపల్లి 10.30,1.35,7.25PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.15,8.00,10.30PM	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,1.00,7.40,10.50	లక్ష్మినరసింహ - మియాపూర్ 1.10,7.50PM	విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 10.45AM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.00,4.35,11.05PM	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.20,4.30,7.40,10.50	AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,10.00	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.50,1.50,7.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 1.00,4.10,10.50PM	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 12.30,4.00,6.50PM	PLATINUM అమీర్‌పేట్ 1.30,6.00PM	ASIAN షా - చింతల్ 11.30,6.30
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 12.55,7.55,10.50PM		అమీర్‌పేట్ 9.30,3.45,10.05	PRASADS ప్రసాద్ - ఎన్టీఆర్‌గార్డెన్స్ 9.00,11.45,2.30,8.00,11.30
			AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.45,4.20,7.10,10.10
			PLATINUM గచ్చిబౌలి 1.00,7.15PM

మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.00,9.15
ఇంద్ర వెంకటరమణ/పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 2.45,6.00 | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.15,6.15PM | తాక్షూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఏషియన్ స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00 | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 2.00,9.16PM | లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.20,9.45

వెంకట్రామ ఎ/సి - వరంగల్	స్వర్ణకళామందిర్ - జనగాం	వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల	పివిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
ఏషియన్ జెమిని - వరంగల్	ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	రామకృష్ణ ఎ/సి - నాగర్‌కర్నూల్	నటరాజ్ 70 ఎ/సి - సంగారెడ్డి
పివిఆర్‌యస్2 - వరంగల్	శాంతి 70 ఎ/సి - మర్రిపెడ	భవాని 70 ఎ/సి - కొత్తకోట	ఏషియన్ శ్రీనివాస - సిద్దిపేట్
వినోద 70 ఎ/సి - ఖమ్మం	బాలాజీ 70 ఎ/సి - ములుగు	సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్	ఏషియన్ మోహన్ - జహీరాబాద్
ముక్తాఎ2 శ్రీనివాస - కరీంనగర్	బాలాజీ 70 ఎ/సి - సత్తుపల్లి	భువనేశ్వర ఎ/సి - ఐజా	యాదగిరి 70 ఎ/సి - గజ్వేల్
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్	లలిత 70 ఎ/సి - ఇల్లందు	వెంకటేశ్వర ఎ/సి - కోదాడ	వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్	శాంతి 70 ఎ/సి - పాల్వంచ	విష్ణురామ్ ఎ/సి - కోదాడ	SVC జెమిని ఎ/సి - మంచిర్యాల
ఏషియన్ ఉషాప్రసాద్ - నిజామాబాద్	న్యూ అశోక - గోదావరిఖని	జిహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ	తిరుమల - సిసిసినర్సాపూర్
పివిఆర్‌వేణు - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జగిత్యాల	ఏషియన్ తిరుమల కాంప్లెక్స్ - సూర్యాపేట్	వెంకటరమణ - కాగజ్‌నగర్
SVC దేవి ఎ/సి - నిజామాబాద్	హరిహర ఎ/సి - జమ్మికుంట	ఏషియన్ శ్రీనివాస - మిర్యాలగూడ	కమల 70 ఎ/సి - బైంసా
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్	సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి	భద్రాద్రి ఎ/సి - భువనగిరి	లక్ష్మి 70 ఎ/సి - తాండూర్
లక్ష్మి ఎ/సి - మహబూబాబాద్	పరమేశ్వరి ఎ/సి - షాద్‌నగర్	శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్	సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
వెంకటేశ్వర ఎ/సి - నల్గొండ	శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి	ఏషియన్ ప్రియా - కామారెడ్డి	మిరజ్ సినిమాస్ - రాయచూర్
ఏషియన్ సాయిదత్త - మెదక్	SVC సినిమా ఎ/సి - గద్వాల్		మరియు మీ అభిమాన థియేటర్లలో

RELEASE BY MYTHRI MOVIE DISTRIBUTORS LLP